**Name of the Publication:** Prajasakthi

**Date:** 22.11.2013

**Edition:** Vijayawada

**Headline:** Cholamandalam Investment and Finance organizes awareness program to Truckers, Drivers

## చోళ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో

# ట్రక్కర్లు, డ్రైవర్లకు అవగాహన

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

మురుగప్ప గ్రూపుకు చెందిన ఆర్థిక సేవల విభాగం చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో సామాజిక అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కంపెనీ నిర్వాహకులు రావు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రక్కర్లు, డ్రైవరు, ఫ్లీట్ నిర్వాహకుల అవసరాలకు అనుగుణంగా సూచనలిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు, వాహన నిర్వహణ సలహాలు, భద్రంగా వాహనం నడపడంలో మెళకువలు, ప్రాథమిక చికిత్స శిక్షణ, రుణాలు, పథకాల పట్ల అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. తొలిరోజే 300 మందికిపైగా ట్రక్కర్లు పాల్గొన్నారని తెలిపారు. డ్రైవర్లకు వ్యక్తిగత భద్రత, రక్షణాత్మక డ్రైవింగ్‌కు సంబంధించిన సుశిక్షితమైన శిక్షణను కూడా అందిస్తున్నామన్నారు.



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది